శ్రీరామచంద్ర మిషన్®
# భారత సమాచార లేఖ
మార్చి 2008 సభ్యులకు మాత్రమే సంపుటి 1 సంచిక 2

ప్రియమైన సోదర సోదరీమణులకు,

ప్రణామములు.

ఈ సమాచార లేఖ మొదటి ప్రచురణకు మీ అత్యుత్సాహకరమైన ప్రతిస్పందనకు కృతజ్ఞతలు. మీ స్పందన, సలహాలను మాకు పంపిస్తుండవలసినదిగా కోరు తున్నాము. సమాచార లేఖ యొక్క నాణ్యతను ఇనుమడింపచేయడానికి అవి చాలా తోడ్పడతాయి. మాస్టరుగారి హైదరాబాదు పర్యటన, వసంతపంచమి ఉత్సవాలు, కోల్‌కత ఆశ్రమ నివేదిక – ఇవి ప్రస్తుత లేఖలోని కొన్ని అంశాలు.

మే లో విడుదల కాబోయే సంచికకు సమాచారం అందించడానికి ఆఖరు తేదీ ఏప్రియల్ 15, 2008. సమాచార సంగతులను, ఒక ఫోటోను జతచేసి జోన్–ఇన్–ఛార్జి ద్వారా పంపవలసినదిగా మనవి.

భవదీయులు
సంపాదకవర్గము



## చెన్నైలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి, దక్షిణ భారతంలో జరుపుకునే ఒక పెద్ద పండుగ. పండించిన పంట చేతికి వచ్చే కాలంలో సంపద, సౌభాగ్యాల మేళవింపుతో జరుపుకునే పండగ సంక్రాంతి. ఈ సమయంలో మాస్టరుగారు చెన్నైలో ఉంటారనే ఉద్దేశ్యంతో, దేశ నలుమూలల నుండి అభ్యాసీలు సంక్రాంతికోసం చెన్నై చేరుకున్నారు.

సంక్రాంతి ముందురోజున ఉదయం సత్సంగం తరువాత, మాస్టరుగారు రెండు ఆడియో సి.డి.లను విడుదల చేశారు.

సంక్రాంతి రోజున, ఉత్సవాల సందర్భంగా వచ్చిన సుమారు నాలుగువేల మందితో, మాస్టరుగారు సత్సంగం నిర్వహించారు. ఆ రోజు సాయంత్రం సో॥ శశాంక్‌చే వేణుగాన కచేరి జరిగింది. పూజ్య గురువర్యులు దానిని చూసి చాల చక్కగా ఆస్వాదించారు.

## హైదరాబాద్‌లో మాస్టరు



సంక్రాంతి ఉత్సవాల తరువాత మాస్టరుగారు కోల్‌కత, హైదరాబాదు పర్యటనలకు బయలుదేరారు. వారు జనవరి 18 నుండి 25 వరకు కోల్‌కతను, 25 నుండి 28 వరకు హైదరాబాదును సందర్శించారు.

హైదరాబాదులో మాస్టరుగారు కారులో తూముకుంట ఆశ్రమానికి వెళ్ళారు. అక్కడ కొన్నివేలమంది అభ్యాసీలు వారిని సాదరంగా ఆహ్వానించారు. 27వ తేదీ ఆదివారం రోజున, ఉదయం సత్సంగం తరువాత మాస్టరుగారు నాలుగు వివాహాలు చేశారు. తరువాత 'పిల్లల సెంటరు'కు శంకుస్థాపన చేశారు. అక్కడ హాజరైన పిల్లలతో మాట్లాడుతూ వాళ్ళను చక్కగ చదువుకొమ్మని, నిజాయితీ తోనూ, విధేయతతోనూ ఉంటూ అందరిపట్ల ప్రేమగా నడుచుకోవా లని ఉద్బోధించారు.



మాస్టరుగారు చాల విశ్రాంతిగాను సంతోషంగాను ఉండి, ప్రతిరోజూ తమ కాటేజి ముందు అభ్యాసీలతో కూర్చొని సహజమార్గసాధనలోని మౌలికాంశాల మీద వివరణలు ఇచ్చారు. ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న మాస్టరుగారి ఈ సందర్శనంలో, మొత్తం 7,500 పైచిలుకు అభ్యాసీలు పాలుపంచుకున్నారు.



పూజ్యగురువర్యులు 28 సాయంత్రం హైదరాబాదు నుండి చెన్నై చేరుకున్నారు. వారు నేరుగా మనప్పాకంలోని బాబూజీ మెమోరియల్ ఆశ్రమానికి వెళ్ళారు.

## చెన్నైలో వసంతపంచమి

పూజ్య ఆదిగురువులు లాలాజీ మహరాజ్‌వారి ముఖ్య జన్మదిన ఉత్సవాలు చెన్నైలో జరిగాయి. వసంత పంచమి ముందురోజు మాస్టరుగారు ఉదయం సత్సంగం నిర్వహించి, 12 వివాహాలను జరిపారు. సుమారు 3,500 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. వసంతపంచమి పండుగరోజున, ఆశ్రమంలో హాజరైన 4000 మంది పైచిలుకు అభ్యాసీలతో మాస్టరుగారు ఉదయం సత్సంగం నిర్వహించారు. సాయంత్రం సత్సంగం సో॥ అజయ్ భట్టర్‌గారు నిర్వహించారు. తరువాత సోదరి ప్రియాంక రామన్‌చే కర్ణాటక సంగీత కచేరి నిర్వహింపబడింది.




పూజ్య గురువర్యులు 'స్పైడర్స్ వెబ్' మూడవ సంపుటికి కన్నడ అనువాదమును కృపతో విడుదల చేశారు. ఈ సందర్భంగా బెంగుళూరుకు చెందిన సో॥ వై.కె. విశ్వనాథ్ మాట్లాడుతూ సాలెగూడు మూడు భాగాలూ అనువదించడానికి తనకు దొరికిన అవకాశానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

### సత్కోలుకు 2008 వేసవి బ్యాచిలు

2008లో సత్కోలు సందర్శనం కోసం వేసవి బ్యాచిలకు దరఖాస్తులు అంగీకరిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. అవి http://www.srcm.info/satkhol/satkhol_home.htm నుండి పొందవచ్చును.

ప్రకటించిన బ్యాచిల కంటె ఇతర తేదీలకోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలులేదు. ముందు వచ్చిన దరఖాస్తులు ముందుగ పరిశీలింపబడతాయి.

దరఖాస్తు ఫారములు నింపే ముందుగ, మార్గదర్శక సూచనలను జాగ్రత్తగ చదవమని మనవి.

ఇంటర్నెట్ సౌకర్యం లేనివారు తమతమ సెంటర్-ఇన్-ఛార్జిలను సంప్రదించవలసింది. ఇంకా ఏమైనా సమాచారం కోసం సత్కోలు పరిపాలనా ఆఫీసును, ఈ క్రింది నెంబర్లపై ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 మధ్యన, సాయంత్రం 3 నుండి 4-30గంll మధ్యన సంప్రదించవచ్చును. టెలిఫోన్ నెం. +91 44 2252 1099 లేదా +91 44 4217 1111; (ఎక్స్‌టెన్షన్ నెం. 218)

### "వారు, హుక్కా, నేను"

చాలామంది అభ్యాసీలనుండి వచ్చిన విన్నపాల మీదనూ, మాస్టరుగారి అనుమతితోనూ, ఈ DVD లు మరల తయారుచేయబడుతున్నాయి. క్రొత్తవి వచ్చిన వెంటనే పంచడం మొదలౌతుంది.

ఈ ప్రత్యేక సంచిక కోసం ఇంకా పైకం కడదామనుకున్న వారు తమ సెంటర్ కో-ఆర్డినేటర్‌ను సంప్రదించ వలసింది.

ఇంకా వివరాలు కావాలంటే ఈ క్రింది అడ్రస్‌కు email చేయండి.

whq.publications@srcm.org

### కన్నడంలో "వారు, హుక్కా, నేను"

"వారు, హుక్కా, నేను"ను కన్నడంలోనికి అనువదించి, కన్నడం మాట్లాడే అభ్యాసీల ప్రయోజనార్థం, పుస్తకం రూపంలో ప్రచురించడానికి నిర్ణయించడమైంది. ఇది ప్రత్యేక ప్రచురణ కనుక దీనిని కోర్సస్ మెంబర్లకు పంచడం జరగదు. దీనిని 2008 జూలై 24వ తేదీన, అనగా మాస్టరుగారి జన్మదిన ఉత్సవాల సందర్భంగా దీనిని విడుదల చేస్తారు.

దీని ఖరీదు : 2008, ఏప్రియల్ 30 కంటే ముందుగ చెల్లించిన వారికి రూ. 200/- గానూ, మే 1, ఆ తర్వాత చెల్లించినవారికి రూ. 300/- గానూ నిర్ణయించడమైనది.

## పూజ్య గురుదేవుల 81వ జన్మదినోత్సవాలు

**లక్నో, ఉత్తరప్రదేశ్, భారత్, 2008 జూలై 23, 24, 25**

పూజ్య గురుదేవుల 81వ జన్మదినోత్సవాలు మరొకసారి లక్నో పట్టణంలో జరుపుకోవడం మన అదృష్టం. ఈ పవిత్ర శుభసందర్భంలో, మనందరం వారి దివ్యసన్నిధిలో గడపడానికి లక్నోలో కలుసుకుందాం.

ప్రపంచం మొత్తంమీద ఉన్న అభ్యాసీలందరి తరఫున, ఇటువంటి మహద్భాగ్యాన్ని మనకు ప్రసాదించినందుకు, ఉత్సవ కమిటి మాస్టరుగారికి కృతజ్ఞతలర్పించుకుంటున్నది. ఎక్కువ సంఖ్యలో అభ్యాసీలు ఇందులో పాలుపంచుకుంటారని ఆకాంక్షిస్తున్నది.


ఈ ఉత్సవాలు శ్రీరామచంద్ర మిషను మరియు సహజమార్గ ఆధ్యాత్మిక ఫౌండేషన్‌ల ప్రోద్భలంతో నిర్వహింపబడుతున్నాయి. ఈ మహత్తరమైన ఉత్సవాలలో పాల్గొని వారి ప్రేమ, కటాక్షాలను పొందగలరని అందరి అభ్యాసీ సోదర సోదరీమణులందరిని ఆహ్వానిస్తున్నది.

మీ అభిమాన పాత్రులు
**ఉత్సవ కమిటీ సభ్యులు**

ఇంకా వివరాలకోసం మీ స్థానిక సెంటర్లను, ప్రశిక్షకులను సంప్రదించగలరు. అవసరమైన ఫారాలు, సమాచారం ఈ క్రింది వెబ్‌సైట్‌లో పొందవచ్చును.
Http://www.srcm.org/members/24july2008/index.jsp

## క్రొత్త MP3 CD లు విడుదల


ఈ క్రింద తెలుపబడిన MP3 CD లు ఈ మధ్య విడుదల చేయబడ్డాయి. అవి ఆడియో, వీడియో కార్పస్ సభ్యులకు వారి వారి సెంటర్ల ద్వారా పంచబడతాయి.




అవి మనప్పాకంలోని బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలోనూ, మీమీ సెంటర్ల లోనూ అమ్మకానికి కూడా లభిస్తాయి.

1. **Collected Talks of the Masters**, MP3 సెరీస్ - సంచిక 5 1989
   ఇది వరుసక్రమంలో వస్తున్న మాస్టరుగారి ప్రసంగాలు. ఇందులో 1989లో భారత్‌లోను, ఐరోపా, అమెరికాలోను ఇచ్చిన 27 ప్రసంగాలు పొందుపరచబడ్డాయి.
2. **HeartSpeak 2005 (హృదయవాణి 2005)**
   ఇందులో మాస్టరుగారు 2005లో భారత్‌లోను, UAE, డెన్మార్క్‌లలోనూ చేసిన 22 ప్రసంగాలు పొందుపరచబడ్డాయి.

## 2008, జనవరి కాన్‌స్టెంట్ రిమంబరెన్స్ (ఇంగ్లీషు)




2008వ సంవత్సరపు మొదటి సంచిక, Constant Remembrance విడుదలైంది. కాపీలు ప్రస్తుతం చందాదారులందరికీ పంచబడుతున్నవి.

## నైవేలీలో ఓపెన్ హౌస్




నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ (NLC) కి నైవేలీ పుట్టిల్లు. అక్కడ ఓపెన్ కాస్ట్ బొగ్గుగనులు ఉన్నాయి. ఇందులోనుండి తీసిన బొగ్గు తమిళనాడుకు కావలసిన విద్యుత్తుకు అధికశాతము అందిస్తుంది. నైవేలీ ఊరు మొత్తం 18,000 ఎన్.ఎల్.సి. ఉద్యోగుల నివాస గృహాలతో (quarters) నిండి ఉంటుంది. వాళ్ళంతా అందులో కుటుంబాలతో నివాసము ఉంటారు. ఈ కాలనీ జీవితం ప్రశాంతతో నిండి ఉండి, సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలలో స్థానికులు పాల్గొనేలా చేస్తుంది. ఈ వాతావరణం మూలంగా గత రెండు సంవత్సరాలనుండి మత, ఆధ్యాత్మిక సంస్థలు ఈ ఊరితో తమ కార్యకలాపాలు ముమ్మరం చేశారంటే ఆశ్చర్యపోవలసిన పనిలేదు.

శ్రీరామచంద్ర మిషను ప్రతి ఆదివారం దాదాపు 50 మంది అభ్యాసీలతో నైవేలీలోని ఒక పాఠశాలలో సత్సంగం జరుపుతారు. శనివారం, జనవరి 26, 2008నాడు తెలుగు సమితి వద్ద ఓపెన్ హౌస్‌ను నిర్వహించారు. అక్కడి అభ్యాసులు తమ బంధుమిత్రులను ఆహ్వానించారు.

సో॥ సి. రాజగోపాలన్ 50 నిమిషాలసేపు తమిళంలో మాట్లాడారు. సహజమార్గాన్ని ఫలప్రదం గావిస్తున్న, అసమానమైన నిర్మలీకరణ, ప్రాణాహుతి, సజీవ సద్గురువర్యుల సహాయ, మార్గదర్శకాలు అనే అంశాలమీద వారు బాగా వివరించారు. సందర్శకులు వేసిన సూటి ప్రశ్నలు ఎక్కువగా సహజమార్గం వారి జీవితాల్లో ఎలా ఉపయోగపడుతుంది అనే దానిమీద ఉండడం వలన, వారు దానిపై ఎంత శ్రద్ధ చూపారన్నది తెలుస్తోంది. ప్రశ్నలకు సరియైన, దృఢంగా మనసుకు హత్తుకునేలా ఇచ్చిన జవాబులు చెప్పుకోదగినవిగా ఉన్నాయి. హాజరయిన 60 మందిలో, 40 మంది అదే సాయంత్రం సాధన మొదలుపెట్టడానికి తయారయ్యారు. వచ్చినవారు, రాత్రి భోజనానికి ఇంటికివెళ్ళి, సిట్టింగు తీసుకోవడానికి మరల వచ్చి, రాత్రి ఆలస్యమైనా కాని వేచి ఉండడం ఎంతో సంతోషకరమైన విషయం. బొగ్గుగని పట్టణంలో చాల చక్కగ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి వచ్చిన హృదయ స్పందన, మరిన్ని హృదయాలు ఇంకా కాంతితో వజ్రాలలా ప్రకాశించాలని కోరుకోవాలనే మన ఆశలు ఉజ్జీవింపచేస్తోంది.

శ్రీరామ్ రాఘవేంద్రన్, చెన్నై


## దీర్ఘకాలిక VBSE అమలు కార్యక్రమం

**ఎయిర్ ఫోర్స్ స్కూలు, బెంగుళూరు (2006-2008)**

వి.బి.ఎస్.ఇ. (విలువ ఆధారత ఆధ్యాత్మిక చదువు - Value Based Spiritual Education) టీము బెంగుళూరులో వివిధ పాఠశాలలో ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన తరువాత దానిని దీర్ఘకాలిక కార్యక్రమంగా మొదలుపెట్టడానికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాలుపంచుకోవలసి ఉంటుంది.

బెంగుళూరు ఎయిర్‌ఫోర్స్ స్కూలు (ASTE) లో ఈ కార్యక్రమం 2006లో మొదలైంది. అందులో పనిచేసే ఒక ఆంగ్ల ఉపాధ్యాయుడు అభ్యాసి కావడం, అతని చొరవ వలన ఇది సాధ్యమైంది. పరిచయాత్మక కార్యక్రమం, తరువాత దానిని వెంబడించడం వలన, ఈ కార్యక్రమాన్ని 2006-07 విద్యా సంవత్సరంలో 3, 4, 5 ప్రాథమిక తరగతులకు మొదలుపెట్టడం జరిగింది. మొదట్లో 3-4 నెలలపాటు ఈ తరగతులను వాలంటీర్లు నిర్వహించి, తరువాత దానిని ఇంకా ముందుకు నడిపించడంకోసం ఉపాధ్యాయులకు అప్పగించడానికి నిర్ణయించడమైంది. SMRTI VBSE గైడు పుస్తకాలు మార్గదర్శకంగా, సంబంధిత పుస్తకాలుగా తీసుకొని, ప్రతి తరగతికి ఒక VBSE వాలంటీరును, తరగతి ఉపాధ్యాయుని కనిపెట్టి తెలుసుకునే వారు (Observer) గాను నియమించబడ్డారు.

దృష్టాంతాలతోను, కార్యక్రమాలతోను తరగతులను శ్రద్ధ కలిగే విధంగా తీర్చిదిద్దారు. పిల్లలకు వారి ఊహలను వ్యక్తపరిచే అవకాశం కలిగించడం వల్ల వాళ్ళు చాలా ఆనందించారు. నాలుగు నెలల కాలం అయిన తరువాత “విలువ ఆధారితి సైన్సు ప్రదర్శన” ను విద్యార్థులు ప్రదర్శించడంతో సంపన్నమయింది. అందులో పిల్లలు ఎన్నో రకాలైన విషయాలను వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రదర్శించారు.



తరువాతి విద్యా సంవత్సరంలో, అంటే 2007-08లో VBSE ని 6 నుండి 10వ తరగతి వరకు మూడు నెలలపాటు అమలు చేశారు. ప్రతి తరగతికి ఒక VBSE వాలంటీరు, చెప్పినది శ్రద్ధగా గమనించడానికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. ఈసారి వాలంటీరు కొన్ని సెషన్లు చెప్పిన తరువాత, ఉపాధ్యాయునికి శిక్షణగా ఉండేందుకుగాను, అతనిని తరగతులు చెప్పమన్నారు. పిల్లలతో మనస్సు విప్పి చర్చించడంతో ఈ తరగతులు చాల చక్కగా సంపన్నమయ్యాయి.

విద్యా సంవత్సరం పూర్తి అయిన తరువాత, ఈ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు తెలిసేలాగ ప్రత్యేకించి ఒక సెషన్‌ను నిర్వహిస్తున్నారు.

– తులసి అరోరా, సరోజ శ్రీనివాసన్, ఆర్. మాధురి, బెంగుళూరు



## ఓపెన్ హౌస్ కార్యక్రమాలు



రాయపూర్ నుంచి 140 కి.మీ. దూరంలో ఉన్న **చందన గ్రామంలో** డిసెంబర్ 25, 2007న ఓపెన్‌హౌస్ నిర్వహింపబడింది. ఇది ఒక మారుమూల గ్రామం. ఇందులో ఎవరూ అభ్యాసీలు లేరు. 40 మంది ఈ కార్యక్రమానికి హాజరైతే 39 మంది పద్ధతిలో చేరారు. అదే రోజు చందన గ్రామానికి 20 కి.మీ.లలో ఉన్న బసన గ్రామంలో నిర్వహించిన దానికి 8 మంది హాజరు కాగా, ఆరుగురు మిషనులో చేరారు.



**బిలాస్‌పూర్** సెంటర్లో డిసెంబర్ 1వ తేదీన నిర్వహించిన ఓపెన్ హౌస్‌కు 114 మంది హాజరు కాగా, ఆరుగురు మిషనులో చేరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ క్రింది చోట్ల ఓపెన్‌హౌస్ కార్యక్రమాలు జరిగాయి.

విశాఖపట్నం దగ్గర **రాజాం**లో స్థానిక న్యాయవాదులకు ఓపెన్‌హౌస్ నిర్వహింపబడింది. 45 మంది న్యాయ వాదులు హాజరయ్యారు.

తూర్పుగోదావరి జిల్లా **తుని**లో జరిగిన ఓపెన్‌హౌస్‌కు, స్థానిక వ్యాపారస్తులతో సహా అరవై మంది హాజరయ్యారు.

**కర్నూలు**లోని స్థానిక ఇంజనీరింగ్ కాలేజి బాలికల హాస్టలులో జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి నూట ఎనభైమంది హాజరయ్యారు.

**మందమర్రి**లో జరిగిన ఓపెన్‌హౌస్‌కు 43 మంది హాజరయ్యారు.

కరీంనగర్ జిల్లా, సిరిసిల్ల మండలంలోని **రగుడు గ్రామం**లో జరిగిన ఓపెన్ హౌస్‌కు 55 మంది గ్రామస్తులు హాజరయ్యారు.

అలాగే **గోదావరి ఖని**లో ఉపాధ్యాయుల కోసం నిర్వహించబడిన ఓపెన్ హౌస్‌కు 20మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అనంతపూర్**లోని సంఘమిత్ర పిక్నిక్ సెంటర్లో పబ్లిక్ మీటింగ్ నిర్వహించబడింది. దానికి సుమారు 20 మంది హాజరయ్యారు.

## డాక్టరు వాలంటీర్లు కావలెను (అల్లోపతి మాత్రమే)

**ఉచిత వైద్య సెంటరు, బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, మనప్పాకం, చెన్నై**



1999 నుండి ఇక్కడ ఉచిత వైద్య సెంటరు నిర్వహింపబడుతోంది. అది 2005 జనవరి 14వ తేదీన పరిపాలన బ్లాకులోని ఎక్కువ స్థలం కలిగిన పోర్షనులోనికి మార్చబడుతుంది. అప్పటినుండి అభ్యాసీలకే కాక, మనప్పాకం చుట్టుప్రక్కల ఉన్నవారు, ఈ సదుపాయం వినియోగించదలచు కున్న వారికి కూడ ఈ సేవలు అంద జేస్తున్నాం. రోజుకు దాదాపు వంద మంది రోగులను ఇక్కడ చూస్తున్నాం.

ఈ ఉచిత వైద్య సెంటరులో ఎడతెగకుండగా పనిచేయడానికి వాలంటీర్లు కావలసి ఉన్నారు. వాలంటీర్లకు ఇక్కడ ఒక ఓరియెంటేషను కార్యక్రమం నిర్వహింపబడుతుంది. అందులో ఈ ఉచిత వైద్య సెంటరు నడిపే తీరు వగైరా వివరింపబడుతుంది. వారు తమతమ సెంటర్లలో అమలుచేయ దానికి అనువుగా ఉంటుంది. డాక్టర్ల ఆచరణాత్మక కష్టాలను దృష్టిలో ఉంచుకొని, వాళ్ళు వచ్చి కనీసం 15 రోజులు, అత్యధికంగా నెలరోజులపాటు తమ సేవలను ఇక్కడ అందించేలాగున నిర్ణయించడ మైంది.

**వాలంటీర్లు ఈ క్రింది వాటిని గమనించవలెను.**

1. సహజమార్గంలో సాధన కనీసం రెండు సంవత్సరాలుగా చేస్తుండాలి.
2. మీరు ఆశ్రమంలో ఉండడానికి ఇష్టపడాలి. ప్రయాణపు ఖర్చులు మీరే భరించవలసి ఉంటుంది.
3. ప్రతి నెలను రెండుగా విభజించబడుతుంది. సుముఖంగా వున్న వాలంటీర్లు వారి ప్రాధాన్యతలను తెలుపుతూ, దానితోపాటు పేరు, చిరునామా, అర్హతలు, సంప్రదింపులకోసం వివరాలు, ఇ-మెయిల్ I.D., వృత్తిలో అనుభవం వగైరా వివరాలు పొందుపరచాలి.
4. మీరు ఇక్కడ ఉన్న సమయంలో, ఆశ్రమ మేనేజిమెంటు మార్గదర్శకత్వముల ప్రకారం పనిచేయవలసి ఉంటుంది. ఉచిత వైద్య సెంటరులోనే వాలంటరీ పనిచేయవలసి ఉంటుంది.
5. మీరు పనిచేయదలచుకొన్న తేదీలను, అనగా నెలలో మొదటి పక్షంలో లేదా రెండవ పక్షంలో, లేదా నెల మొత్తం, వాలంటరీ పనిచేస్తారా అనే విషయం తెలియపరచవలెను.

ఈ కార్యక్రమం 2008, ఏప్రియల్ 1 నుండి ప్రారంభించదలచుకొన్నాము. ఏమైనా ప్రశ్నలు, జవాబులు, దరఖాస్తులు ఈ క్రింది చిరునామాకు త్వరగా పంపవలసినదిగా కోరడమైనది.

Dr. U. రవీంద్రన్
కో-ఆర్డినేటర్, ఫ్రీ మెడికల్ సెంటరు,
బాబూజీ మెమోరియల్ ఆశ్రమం,
మనప్పాకం, చెన్నై-'16.
ఫోన్ : 42171111 / 93828 77974 (మొబైల్)
ఇ-మెయిల్ id: druravindran@gmail.com

పనిని ఎవరూ ఎప్పుడూ ఇవ్వరు. పనిని మనమే తీసుకోవాలి. నేను నమ్ముతాను. ఇది పని చేయడంలోని రహస్యములలో ఒకటి. ఎవరినైనా పిలిచి, మాస్టరుగారు వారికి పనిని అప్పగించడం నేను చూడలేదు. కాని ఎవరైనా పని చేస్తానని స్వచ్ఛందంగా వస్తే, అప్పుడు మాస్టరుగారు అతనికి పనిని, దానిని చేయడానికి శక్తిని కూడ ఇస్తారు. ఒకవేళ అతను పనిచేయడంలో శ్రద్ధ చూపిస్తూ ఉంటే, అతనికి ఇంకా, ఇంకా ముఖ్యమైన పనిని ఇస్తారు.

కనీసం ఆధ్యాత్మిక క్షేత్రంలో, ఇదే పనిలోని రహస్యమని నేను మరల చెబుతున్నాను.

– పి. రాజగోపాలాచారి

(ఆధ్యాత్మిక జ్వాల, సాలెగూడు, సంపుటి-2, పేజి-351)

## వసంతపంచమి ఉత్సవాలు

పూజ్య గురుదేవులు, లాలాజీ మహరాజ్‌గారి జన్మదిన ఉత్సవాలు ఎంతో భక్తి, ప్రేమ, విశ్వాసంతో, దేశంలోని అన్ని సెంటర్లు, ఉపసెంటర్లలో జరుపుకున్నారు. ఒరిస్సాలాంటి చాలా రాష్ట్రాల్లో అభ్యాసీలందరూ కలసి ఒకచోట ఈ ఉత్సవాలు జరుపుకున్నారు. అదే విధంగా పెద్ద రాష్ట్రాల్లో, కొన్ని జిల్లాల అభ్యాసీలు ఒకచోట కలిసి ఈ ఉత్సవాన్ని జరుపుకున్నారు.

ఉత్సవాలు ఉదయం, సాయంత్రం సత్సంగాలతో అలరారాయి. లాలాజీ మహరాజ్‌గారి జీవిత విశేషాలతో కూడిన ప్రసంగాలు, 'వారు, హుక్కా, నేను' సి.డి.లను వెయ్యడం, కొన్ని భజనలు మొదలైన కార్యక్రమాలు ఉదయం సత్సంగం తరువాత జరిగాయి. తరువాతి రోజు ఆదివారం కావడం మూలాన, ఈ ఉత్సవాలు చాలా చోట్ల మరుసటి రోజుకూడా పొడిగించబడ్డాయి.

ఉత్తరప్రదేశ్‌లోని గోలాగోకనాథ్ ఆశ్రమంలోని వంటగది కూడ ప్రారంభించారు. రెండు రోజుల అభ్యాసీ ప్రాథమిక శిక్షణా కార్యక్రమం ఈ ఉత్సవాల తరువాత నిర్వహింపబడింది. 42 సెంటర్లనుండి నాలుగువందల మంది అభ్యాసీలు ఇందులో పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారందరినుండి చక్కని స్పందన లభించింది.

ఇండోర్ సెంటరు చుట్టుప్రక్కల గల మొహు, దేవాస్, నర్మదానగర్, సన్‌వెర్, దార్ మండు వంటి ఉపసెంటర్ల వారికి ఈ ఉత్సవాలు ఇండోర్‌లో జరుపుకోవడానికి ఆతిథ్యమిచ్చింది. సుమారు 500 మంది అభ్యాసీ సోదరసోదరీమణులు సత్సంగానికి హాజరయ్యారు. తేనీరు తరువాత, సెంటరు పిల్లలచే 'మీరా' సంగీత రూపకం ప్రదర్శింపబడింది.

ఈ పవిత్రమైన రోజున, వివిధ సెంటర్లలో ఉత్సవాలకు హాజరైన అభ్యాసీలు ఒక మంచి ప్రత్యేకమైన వాతావరణాన్ని అనుభవించారు. వారు దివ్యమైన గొడుగు క్రింద ఉన్నట్లుగా అనుభూతి చెందారు. ఉత్సవాలు ముగించుకున్న తరువాత వెళ్ళేటప్పుడు మన ప్రియమైన మాస్టరుగారి పట్ల కృతజ్ఞతాభావంతో వారి హృదయాలు నిండిపోయాయి.

– వికల్ప్, శేఖర్ రాయ్, ప్రభాత్ కుమార్

## పైథాన్ సెంటర్ ధ్యానమందిరం

శ్రీరామచంద్ర మిషను ఎదుగుదలలో 2008 ఫిబ్రవరి, 1వ తేదీ ఒక ప్రాముఖ్యమైన రోజు. ఆ రోజున పైథాన్ సెంటరును ఒక అభ్యాసి సోదరుని ఇంట్లో ప్రారంభించారు. దీనిని ముందు ప్రతిష్ఠాన్ అని పిలిచేవారు.



పైథాన్, ఔరంగాబాదుకు 56 కి॥మీ॥ దూరంలో గోదావరి ఒడ్డున ఉన్న ఒక చిన్న ఊరు. పైథాన్ చారిత్రకమైన స్థలమే కాక చాలామంది మహానుభావులు దర్శించిన స్థలం. శతాబ్దాల క్రితం, ప్రఖ్యాత మరాఠకవి, యోగి అయిన ఏకనాథ్ ఇక్కడే నివసించాడు. భానుదాస్, ముక్తేశ్వర్ అను సాధువుల పిట్టినిల్లిది.

ఔరంగాబాద్ ఇక్కడినుండి అతి దగ్గర రైల్వేస్టేషను, విమానాశ్రయం. ఔరంగాబాద్–పైథాన్ రహదారి బాగుంటుంది. సిటీ సెంటరునుండి ధ్యాన మందిరం ఒక కిలోమీటరు దూరం ఉంటుది. దాదాపు 80 మంది ఈ ధ్యానమందిరంలో కూర్చోవచ్చును. మహారాష్ట్ర జోన్–ఇన్–ఛార్జి సో॥ ఎస్.వి. వైద్యగారు ఈ హాలులో మొదటి సత్సంగం నిర్వహించారు. తరువాత సెంటరు అభివృద్ధి చెందాలంటే అభ్యాసీల పాత్ర గురించి ప్రసంగించారు.

భవిష్యత్తులో "సహజ నగర్" ఒకటి ఇక్కడ స్థాపించబడాలని వారు ఉద్దేశపడ్డారు.

## న్యూఢిల్లీ సేవాశ్రమంలో యువత వర్క్‌షాపు

జనవరి 12వ తేదీన న్యూఢిల్లీ సెంటరు యువతకు "అంతరంగ జాగృతి" మీద ఒక కార్యక్రమం జరిగింది. "మానవ జీవితంలో ఆధ్యాత్మికావసరం, మరియు సమర్థ సద్గురువు ద్వారా అంతరంగ జాగృతి" అనే విషయాలపై ఒక వర్క్‌షాపు నిర్వహింపబడింది. మాస్టరుగారు నిశ్శబ్దంగా మన హృదయాలలో ఎలా మార్పు తీసుకువస్తారో చెబుతూ మన స్వభావాన్ని అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని వక్తలన్నారు.

ఈ విషయాలపై అభ్యాసీలను గ్రూపులుగా చేసి మాట్లాడమన్నారు. తరువాత ప్రశ్న–జవాబుల కార్యక్రమం, క్విజ్ కార్యక్రమం నిర్వహింపబడ్డాయి. క్విజ్‌కు మంచి స్పందన లభించింది. ఢిల్లీ యువతకు ఈ కార్యక్రమం నేర్చుకొనే అనుభవాన్ని, క్రొత్త ఉత్సాహాన్ని కలగజేసింది.

– విజయ విఠల్, క్రొత్త ఢిల్లీ



## కాంతి కేంద్రాలు - బాబూజీ మెమోరియల్ ఆశ్రమం - కోల్‌కత

*"పక్షి రెక్కలు పరుచుకున్నట్లు మిషను నలుదిశల వ్యాపిస్తోంది. అందులో ఈ ఆశ్రమం ఒక ఈకలాంటిది. భవన నిర్మాణ సౌందర్యం, అద్భుతమైన పెద్ద పెద్ద భవనాలు. ఇవన్నీ పైపై హంగులు మాత్రమే. మన యదార్థమైన జీవితాన్ని వదిలిపెడితే ఇవన్నీ డొల్లలున్న ఇటుకలలాంటివే. మనం ఆశ్రయం పొందడానికి పనికి వచ్చే చోటుగా ఆశ్రమాన్ని దిద్దుకోవాలి. అక్కడ మన ఆత్మ ప్రశాంతతను పొందగలగాలి. అత్యున్నత స్థితిలో ఐక్యం కోసం ప్రయత్నించగలిగే స్థలంగా పెంపొందించుకోగలగాలి."*

కోల్‌కత బాబూజీ మెమోరియల్ ఆశ్రమాన్ని ప్రారంభోత్సవం చేస్తూ సో॥ అజయ్‌భట్టర్‌గారు అన్న మాటలివి, సిమెంటు, ఇటుకల మాదిరిగానే ఎంతోమంది అభ్యాసీల ప్రేమ, భక్తిభావాలతో నింపి నిర్మించిందీ ఆశ్రమం. 2002, మార్చి 17వ తేదీన ప్రియతమ మాస్టరుగారు దీనికి శంకుస్థాపన చేశారు. కాని యదార్థంగా ఆశ్రమ కట్టడ కార్యక్రమం నవంబరు 15న మొదలై, రికార్డు సమయంలో పూర్తి అయింది 2003, డిసెంబర్ 25వ తేదీన ప్రారంభోత్సవానికి నోచుకున్నది.



నగరానికి తూర్పుదిక్కున రూబీ హాస్పిటలుకు వెనుకవైపున ఈ ఆశ్రమం రూపుదిద్దుకున్నది. ఇది రైల్వే స్టేషను నుండి 18 కి॥మీ॥, విమానాశ్రయం నుండి 21 కి॥మీ॥ దూరంలో ఉన్నది.

నిర్మాణం మొత్తం 48,000 చ॥ అడుగుల విస్తీర్ణం కలిగి, రెండు బ్లాకులుగా నిర్మించబడింది. కార్యాలయ గది, వంటగది, దానికెదురుగా భోజనశాల క్రింది అంతస్తులో ఉన్నాయి. పై అంతస్తులలో అభ్యాసీల గదులు, సుందరమైన మాస్టరుగారి కాటేజి, గొప్ప ధ్యానమందిరం నిర్మించబడ్డాయి. అభ్యాసీ డార్మిటరీలు ధ్యాన మందిరం క్రింద నిర్మించబడ్డాయి. అభ్యాసీ సోదర, సోదరీమణులకు వేరువేరుగా శౌచాలయాలు (Toilets) ఉన్నాయి. ఇతర ఆశ్రమాలతో పోలిస్తే కోల్‌కత ఆశ్రమం అంత పెద్దది కాకపోయినప్పటికీ సుందరమైన డిజైన్‌తో ఉన్న కట్టడాలకు చుట్టూ అందమైన, కోమలమైన పచ్చదనం, మైదానంతో ఉండి, ఒక ప్రక్క పిల్లలకోసం జారుడు బల్లలు, ఊయలలు, బాస్కెట్‌బాల్ కోర్టులతో ఈ ఆశ్రమం అలరారుతోంది.





ధ్యాన మందిరానికి మెట్లమీదుగా ఒక దారి, రాంప్ (Ramp) మీదుగా ఒక దారి ఉన్నాయి. మన మిషను చిహ్నంలో ఉన్నట్లుగా పర్వతాలను, అడ్డంకులను దాటుకుంటూ, మనం అత్యుత్తమమైన గమ్యాన్ని చేరేవరకూ ముందుకు సాగే చిహ్నాన్ని ఇది తలపింపచేస్తుంది.

మాస్టరుగారి కాటేజి సర్వాంగసుందరంగా తయారుచేయబడి, వారి పడక గది నానుకుని ఒక పెద్ద వరండాతో మొదటి అంతస్తులో దర్శనమిస్తుంది. అక్కడ, కాటేజి క్రింద, భోజనశాలకు ఎదురుగా ఎదురుచూస్తున్న అభ్యాసీలతో, మాస్టరుగారు తరచుగా ఆ వరండాలో కూర్చుని, మాట్లాడుతూ వారికి ఉత్సాహాన్ని కలిగిస్తుంటారు.

ఏ మహా మాస్టరుగారి సంస్మరణార్థం ఈ ఆశ్రమం స్థాపించి, కృతజ్ఞతాపూర్వకంగా మనప్రియతమ గురువర్యులు అంకితం గావించారో, ఆ పూజ్య బాబూజీ మహరాజ్‌గారి పాలరాతి విగ్రహాన్ని ధ్యానమందిరం దగ్గరున్న పచ్చిక బయలులో ఈ మధ్య స్థాపించారు.

*"మిషను బ్రహ్మాండంగా విస్తరిస్తున్నదనడానికి ప్రత్యక్ష నిదర్శనమే ఈ కోల్‌కత ఆశ్రమం... మన మిషను ఇటువంటి కాంతి కేంద్రాలనుండి ఈ భూమండలమంతా కాంతులు విరజిమ్ముతుంది. వాటిని మనం దాచిపెట్టలేము"* ఇవి పూజ్య గురుదేవులన్న మాటలు.

**To subscribe to this Newsletter please visit http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp**
**For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2008 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
Shri Ram Chandra Mission", "Sahaj Marg", SRCM , Constant Remembrance and the Mission 's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.
This message may be edited for content and is intended exclusively for the members of SRCM.